# చందన ధారణ ప్రాముఖ్యత

ఉదయము, సాయంత్రము స్నానానంతరము ప్రతి ఒక్కరు చందనాన్ని ధరించాలి.

"చందనస్య మహాత్పుణ్యం పవిత్రం పాప నాశనం

ఆపదాం హరతే నిత్యం లక్ష్మీ తష్ఠతి సర్వదా " అను మంత్రముతో చందన ధారణ చేయవలెను.

చందనము వలన అత్యంత పుణ్యము , పవిత్రత , పాపములు అన్నీ నశించును.

నిత్యము వచ్చే ఆపదలనుండి రక్షణ ఏర్పడుతుంది, ఎల్లప్పుడు లక్ష్మీ స్థిరముగా ఉంటుంది.

చందన ధారణ వలన " మస్తిష్కం శాంతం భూయాత్ , అనుచితం అవేశం భూయాత్, శీర్షం ఉన్నతం భూయాత్" అనగా - మస్తిష్కము శాంతంగా ఉంటుంది, శాంత మస్థిష్కముతో తీస్కొనే నిర్ణయాలు సరిగ్గా ఉంటాయి,అనవసరమైన అవేశము రాదు, మనము చేసే కర్మలలో ఉన్నతి పెరిగి ఎప్పుడూ మనం తల దించే పరిస్థితి కాకుండా ఉన్నతంగా తల ఎత్తుకుని తిరిగే పరిస్థితులు ఉంటాయి.

చందన ధారణ ప్రాముఖ్యత

మనము నిత్యము చందన ధారణ చేయుటవలన సాధించే అధ్యాత్మిక ప్రగతి :

1. మనము ఏరోజు లక్షాన్ని ఆరోజు చేరుతున్నామా లేదా అనేది సరిచూసుకోవాలి. ఏ రోజు పనిని అ రోజు తప్పనిసరిగా పూర్తిచేసి పడుకోవాలి.

2. పరిణామ క్రమములో మనము ఏ రోజు ఎంత ముందుకు వెళుతున్నామూ ?

3. ఋషి, మహర్షి, రాజర్షి, బ్రహ్మర్షి, దేవర్షి స్థాయిలకు వెళ్ళేందుకు ప్రతిరోజు ఒక్కొక్క అడుగు ముందుకు వెయ్యవలెను.

- అజ్ఞా చక్రముపై చందనాన్ని ధరించుట ద్వారా మనము గురువుకి సంపూర్ణ సమర్పణను చేసే శక్తిని సాధిస్తాము. గురువు యొక్క ఆజ్ఞను పాటించుట అనునది అర్జునుడి జీవితము నుండి అర్థం చేసుకొనవలెను. శ్రీ కృష్ణుడు

ఇఛ్ఛామృచ్చువు ఉన్న భీష్ముడిని, కర్ణుడిని, అన్నదమ్ములను చంపమంటె చంపాడు. వారితో యుద్ధం చేసాడు. తద్వార భీష్ముడి కోరిక తీరింది, అర్జునుడి చేతిలో చనిపోయిన వారందరూ పరిణామ క్రమములో ముందుకు పెళ్ళారు. గురువు చెప్పింది చేస్తె చాలు. ఎలాంటి ఎదురు ప్రశ్నలు లేకుండా పని చెయ్యాలి.

- మనము ఎన్నో పారాయణలు . పూజలు చేస్తూ ఉంటాము. శ్రీ రామ చంద్ర మూర్తికి ఆదిత్య హృదయము నేర్పిన తర్వాత ఆ జ్ఞానాన్ని ఉపయోగించి ఆయన యుద్ధం చేసాడు. పారాయణ మాత్రమే చేస్తూ కూర్చోలేదు. అలానే అర్జునుడు గీతా పారాయణ చేస్తూ కూర్చోలేదు, గీతని ఆచరణలో పెట్టాడు. అందువలనే , ఈ నాటికి గురు శిష్య సంబంధము అంటే అర్జునుడిని గూర్చే చెప్పకుంటాము. చందన ధారణ వలన గురువు ఇచ్చే ఆజ్ఞని పట్టుకొగలగాలి.
- సాధకుడు చందన ధారణ చేయటమువలన సాధనలో పుట్టే వేడి కాస్త సర్దుకుంటుంది. అంతే కాదు సుషుమ్నా నాడి అత్యంత శక్తివంతమవుతుంది.